GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ ల్యాండ్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 22-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## తెలంగాణ కంచి..కొడకంచి

- నేటి నుండి బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన ఆదినారాయణుడు
- తెలంగాణలోని వెయ్యేల చరిత్ర కలిగిన క్షేత్రం..
- బంగారు బల్లి, వెండి బల్లి బ్రహ్మసూత్ర శివలింగం.. ఈ ఆలయ ప్రత్యేకత...
- బ్రహ్మోత్సవాలు 22 న మొదలుకొని 31వ తేదీ వరకు ముగింపు...
- 25న స్వామివారి దివ్య కళ్యాణోత్సవం అశ్వసేవ ఊరేగింపు...
- 29న జాతర, స్వామివారి దివ్య రథోత్సవం ఊరేగింపు..

సంగారెడ్డి జిల్లా, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామంలో తెలంగాణ కంచి గా పేరుగాంచిన అతి పురాతన ఆలయం ఉన్నది. కొడకంచి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామివారు కొలువు దీరి ఉన్నారు. ఆలయం వెయ్యేల్ల చరిత్ర కలిగిన ప్రముఖ పుణ్యక్షేత్రంగా పరడవిల్లుతున్నది. బంగారు బల్లి, వెండి బల్లి ఈ యొక్క ఆలయానికి ప్రత్యేక విశిష్టత కలిగి ఉంది.

2లో



2లో

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన

- ట్రినిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు
- రోడ్డు భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ...
- పతి విద్యార్థికి ప్రధమ చికిత్స పై అవగాహన ఉండాలి...
- సీఐ జి.మన్మధ కుమార్
- మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి

## జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం



2లో

- నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి.
- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.
- ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్?ఐఆర్ నమోదు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):**

జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు, మరింత కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో, జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్?లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల చొరవ, నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన





**చౌటుప్పల్,జనవరి 21, క్రైమ్ మిర్రర్ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఏడు నుండి పదవ తరగతి బాల బాలికలకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ సిఐజి మన్మథ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎస్సై అజయ్ భార్గవ్ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థినీ విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత లైసెన్స్ పొంది మాత్రమే వాహనం నడపాలని సూచించారు. అప్పటివరకు వాహనం నడపరాదని నడిపిన యెడల వాహన యజమానికి తల్లిదండ్రులకు జరిమానాలతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా 30 సంవత్సరాల లోపు వారితోనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యార్థినీ విద్యార్థులు అందరూ తమ తల్లిదండ్రులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనాలను ఓవర్ టేక్ చేయవద్దని తెలపాలన్నారు.రోడ్డు సూచికలో చూపించిన విధంగా వాహనాల స్పీడు నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. ఫ్యామిలీతో కలిసి వేడుకలకు వెళ్ళినప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించేందుకు తమ వంతుగా కృషి చేయాలని అన్నారు.

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి: ప్రణీత్ రెడ్డి**

రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత,గుడ్ సమా రిటరిటన్ కు ప్రభుత్వం అందించే ప్రస్తాల గురించి విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే లాగా చేయడం పిల్లల బాధ్యతను గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు , సమన్వయకర్తలు మాలిక్ ,శివరాణి, శ్రీవాణి, శ్రీదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం



చేపడుతున్న, ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ, ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, నేరం చేసినవారికి శిక్ష, నేరం చేయని వారికి రక్షణ అన్న లక్ష్యంతో, పోలీస్ శాఖ పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ, నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆయన అన్నారు. పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో, విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్?షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రత, ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్?ను అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్?లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై, ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ, వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా, మౌఖికంగా సమాచారం అందిస్తే, మహిళలు, చిన్నారులు తదితర బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే, వారి ఇంటి వద్దే ఎఫ్?ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో, ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్పై డిఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్?బీ డీఎస్పీ రవి, సీఐలు, ఎస్?ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కంచి..కొడకంచి

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 21:** కాంచీపురంలోని వరదరాజ పెరుమాల్ ఆలయంలో ఉన్నట్లుగానే ఇక్కడ బంగారు బల్లి, వెండిబల్లి ప్రతీక. కంచి క్షేత్రంలో జరిగే పూజలు ఈ యొక్క ఆలయంలో తమిళ్ పెరుమాల్ వేదమంత్రాలతో ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయి. ఈ ఆలయానికి తమిళనాడులోని కంచికి వెళ్లకుండా తెలంగాణ కొడకంచికి రావాలని ఇక్కడ ప్రతీదీ, సరీసృపాల వల్ల కలిగే దోషాలు, పాము, బల్లి వంటి సకల దోషాలు ఈ ఆలయంలోని ప్రతిమలను తాకడం ద్వారా ఆయా దోషాల నుండి విముక్తి పొందుతారని నానుడి. ఆలయ సమీపంలో ఉన్నటువంటి తెలంగాణలోని వెయ్యేల చరిత్ర గలిగిన బ్రహ్మసూత్ర శివ లింగం అతి పవిత్రమైన శివ లింగం. నీటిలో కొట్టుకు వచ్చిందని ఇది కోటి శివ లింగాలతో సమానమని భక్తులు నిరంతరం అభిషేకాలతో ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. ఈ ఆలయం సందర్శించడం ద్వారా సకల అష్టైశ్వర్యాలను పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారని, కొడకంచి దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతుందని, ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు తెలిపారు. ఈ ఆలయ బ్రహ్మోత్సవ వార్షికోత్సవాలు 22న మొదలుకొని 31వ తేదీ వరకు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 22న శుద్ద చవితి అధ్యయనోత్సవం తులాకి సేవ, 23న పంచమి అధ్యయనోత్సవం, సాయంత్రం తులాకి సేవ ఊరేగింపు, 24న పరమపదోత్సవం పుట్ట బంగారు సేవ, అగ్ని ప్రతిష్ట, 25న శ్రీవారి ధ్వజ రోహణం, సాయంత్రం స్వామివారి దివ్య కళ్యాణోత్సవం, అశ్వసేవ ఊరేగింపు, 26న హనుమంత సేవ ఊరేగింపు, 27న గరుడ ప్రతిష్ట గరుడ వాహన సేవ ఊరేగింపు, 28న తిరువంజనం స్వామివారి అలకసేవ, హోమం బలి మరణం, రథ ప్రతిష్ట. 29న ముఖ్య ఘట్టం జాతర స్వామివారి దివ్య రథోత్సవం ఊరేగింపు 30న దోపిసేవ హోమం పూర్ణహుతి పుష్పయాగం భూత బలి సప్తవరణాలు ఏకాంత సేవ, 31న త్రయోదశి శనివారం 16వ పండుగ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు నారాయణచార్యులు ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు పేర్కొన్నారు.

**బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి:**

ఆదినారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలకు, జాతరకొచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా మంచినీటి సదుపాయం, వైద్య సిబ్బంది, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ లో ఏర్పాటు, ఆలయ కమిటీ వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ప్రయాణం భక్తులకు అందుబాటులో ఉండేలా పటాన్ చెరు నుండి బొంతపల్లి కమాన్ వరకు 515 నెంబర్ గల ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని, ఓఆర్?ర్ సుల్తాన్పూర్ ఎగ్జిట్ నెంబర్ 4 నుండి కూడా భక్తులు రావచ్చని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ అల్లాణి రామోజీరావు తెలిపారు.

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి కదులుతున్న పల్లెలు

- బెల్ట్ షాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి ర్యాలీలు
- చాటుమాటుగా కిరాణా షాపుల్లో మద్యం అమ్ముతున్న వాళ్లకి యూత్ కౌన్సిలింగ్
- మద్యం నియంత్రణ దిశగా మునుగోడు లో మారుతున్న ముఖచిత్రం

**గట్టుప్పల్, జనవరి 21(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేదే లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్పందన వస్తుంది... ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం ఎందుకని పొద్దంతా మీరు తాగిన తర్వాతే ప్రజలకు తాపించడని మద్యం వ్యాపారులను ఉద్దేశించి అన్న మాటలకు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, చదువుకున్న మేధావులు, సామాజిక అనుభవజ్ఞులు శబాష్ అంటున్నారు.. రాజగోపాల్ రెడ్డి మద్యం విషయంలో మాట్లాడే మాటలు అక్షర సత్యాలని మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, గ్రామాలలో యుక్త వయసులోనే మహిళలు విదవలు గా మారుతున్నారని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని చెబుతున్నారు...2018లో తాను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుడి గా గెలిచిన తర్వాత గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలిస్తానని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు..గెలవగానే బెల్ట్ షాపులను నిర్మూలించాలని పిలుపునిచ్చారు..ఆ పిలుపు అందుకున్న కొన్ని గ్రామ పంచాయతీలు గ్రామ సభ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిర్మూలించాయి.. బెల్టు షాపులను నిర్మూలించిన గ్రామాలకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు.. కానీ రాష్ట్రంలో టిఆర?స్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన అనేది సక్సెస్ కాలేదు... తిరిగి 2023లో గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలన లేకుండా చేశారు.. అక్కడితో ఆగకుండా నూతన మద్యం పాలసీ రాగానే మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపులు దక్కించుకునే వాళ్లకు పలు సూచనలు చేశారు ఆ సూచనల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు... ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మునుగోడులో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయపాలన కొనసాగుతోంది..అయితే ఇటీవల కొందరు మద్యం షాపుల యజమానులు సమయపాలనలో కొద్దిగా మార్పులు తీసుకురావాలని కోరడానికి రావడంతో మద్యం షాపుల సమయపాలనలో ఎటువంటి మార్పు ఉండదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.. తాము ఎన్నుకున్న తమ నాయకుడు ప్రజల ఆరోగ్యం పట్ల కమిట్మెంట్తో పని చేస్తున్న విధానాన్ని చూసి ఆయన సంకల్పానికి అనుగుణంగా మునుగోడు నియోజకవర్గం




లోని గ్రామాలలో చాటుమాటుగా బెల్ట్ షాపులను నిర్వహించొద్దని ర్యాలీలు నిర్వహిస్తున్నారు.. గట్టుప్పల్ మండలం వెల్మకన్నే గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించద్దని ర్యాలీ తీస్తూ ప్రతి ఒక్క కిరాణా షాప్ యజమాని దగ్గరికి వెళ్లి రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్దతుగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో చాటుమాటుగా మద్యం అమ్మకాలు జరిపితే ఊరుకోమని కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ప్రకృతికి అనుగుణంగా మనిషి జీవన విధానం కొనసాగుతోంది సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మనిషి కష్టపడి పని చేయాలని ప్రకృతి నేర్పింది.. ఎన్నో వేల తరాలు ఆ ప్రకృతి నియమాలకు కట్టుబడే జీవనాన్ని కొనసాగిస్తూ తరువాతి తరానికి ఆ జీవన విధానాన్ని అందించారు... కానీ ప్రకృతి విధానానికి విరుద్ధంగా సూర్యోదయం నుంచి తాగడం మొదలుపెడుతున్నారు పనిచేసుకొని పైసలు సంపాదిస్తూ భార్య పిల్లల్ని సాకాల్సిన సమయాన్ని తాగుడుకు కేటాయిస్తూ బానిసలుగా మారి కుటుంబాలను ఆర్థికంగా ఆరోగ్యంగా దెబ్బ తీసుకుంటున్నారు.. సూర్యోదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికి ప్రజలు పొద్దంతా పనిచేసుకున్న తర్వాతే తాగుడు గురించి ఆలోచించాలనే సంకల్పంతోనే మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయాలలో మార్పు విధానాన్ని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీసుకొచ్చారు.. తాను తాగుడుకు వ్యతిరేకం కాదని పొద్దస్తమానం పనిచేయకుండా అతిగా తాగే విధానానికి మాత్రమే వ్యతిరేకమని ఎన్నో వేదికల మీద స్పష్టం చేశారు..ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం మంచిదికాదని వైన్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు..అక్కడితో ఆగకుండా మొదట మనం పాటిస్తేనే ప్రజలు పాటిస్తారని తనతో పాటు తిరిగే తన అనుచరులకు అభిమానులను కూడా పగటిపూట మద్యం సేవించొద్దని హుకుం జారీ చేయడంతో నాయకులు అభిమానులు కూడా పగటి పూట మద్యం తీసుకొనే విధానానికి స్వస్తి పలికారు...

# విద్యుత్ షాక్ తగిలి మేక మృతి.. కన్నీటి పర్యంతమైన గొర్రెల కాపరి!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):**గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో మంగళవారం (జనవరి 21) మధ్యాహ్నం ఒక విషాద సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ గర్భం దాల్చిన (సూడి) మేక మృతి చెందింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గుంజపడుగు గ్రామానికి చెందిన మారం కొమురయ్య గొర్రెలు, మేకలు కాస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మేత మేస్తుండగా, మూగజీవం కావడంతో ప్రమాదం పసిగట్టలేక విద్యుత్ ట్రాన్స్?ఫార్మర్ కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది.అల్లారుముద్దుగా పెంచుకుంటున్న మేక, అది కూడా సూడి మేక మరణించడంతో కొమురయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇది అనుకోకుండా జరిగిన ప్రమాదమే అయినప్పటికీ, జీవనాధారాన్ని కోల్పోయిన తన పరిస్థితిని గమనించి విద్యుత్ శాఖ అధికారులు గానీ, ప్రభుత్వం గానీ పెద్ద మనసుతో స్పందించి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. పేదవాడైన తనకు జరిగిన నష్టానికి పరిహారం అందిస్తే ఎంతో మేలు జరుగుతుందని వేడుకుంటున్నాడు.





# మీసాల నరసింహకు ఘన సన్మానం

**చౌటుప్పల్.జనవరి 21. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,దండు మల్కాపూర్ గ్రామ ఉపసర్పంచ్ మీసాల నర్సింహ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి వారికి కుర్చీని బహుమనంగా అందజేసి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మీసాల నరసింహ మాట్లాడుతూ... తనను సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన తోటి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు 8వ వార్డు మెంబర్ సుక్క రవీందర్, వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.గౌస్ ఖాన్ , వార్డు మెంబర్ లు ఈడ్డుల ఇంద్రసేన యాదవ్, షేక్ అంజుం అంజద్,పక్కిర్ వంశీధర్ రెడ్డి ,ఉప్పరి అనిల్ కుమార్,అత్తపురం సంతోష అంజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడ్డుల మస్తాన్ బాబు యాదవ్,కంచర్ల అశ్విన్ రెడ్డి , పక్కిర్ ప్రభాకర్ రెడ్డి , గుండ్ల చంద్రశేఖర్ ముదిరాజ్ ,దౌడి వెంకటేష్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్ , కంచర్ల ప్రవీణ్ రెడ్డి , ఈడ్డుల పరమేష్ యాదవ్,చేపూరి మహేష్, చిట్టంపల్లి జంగయ్య ,మహంకాళి క్రిష్ణ ,బుర్ర విజయ్ గౌడ్ , ఈడ్డుల జంగయ్య,సుక్క క్రిష్ణ ,ఈడ్డుల కేశవ్ యాదవ్,గుర్రం పోచయ్య, దౌడి లింగస్వామి,కంచర్ల మధుసూదన్ రెడ్డి,దౌడి రాజేష్,చందుపట్ల సాయి నేత,బుర్ర శ్రీకాంత్ గౌడ్ , ఈడ్డుల రాజేష్ యాదవ్ , పక్కిర్ వంశీధర్ రెడ్డి , పెంబళ్ళ శ్రీకాంత్, ఈడ్డుల నరేష్ యాదవ్,ఈడ్డుల వంశీ యాదవ్,జొన్నగంటి సూర్యం,మీసాల సాయి , కంచర్ల నవీన్,సందగల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్. జనవరి 21. క్రైమ్ మిర్రర్ :** నేలపట్ల గ్రామానికి చెందిన పబ్బు బిక్షపతి గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న నేలపట్ల మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడం రాములు ఆధ్వర్యంలో బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు . ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామ సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్, 5వ వార్డ్ నెంబర్ పాలమాకుల నర్సింగ్, 8వ వార్డ్ మెంబర్ బూడిద లింగస్వామి, 9వ వార్డు చప్పుడు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలమాకుల యాదయ్య, చిన్నం బీరయ్య, తడక ఆంజనేయులు, గుర్రం శ్రీనివాస్, పబ్బు మహేష్ గౌడ్,మేడి నరేష్, గంజి సురేష్, కోరుకొని నరసింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పబ్బు శేఖర్, మునుగోడు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దొడ్డి శివశంకర్, చౌటుప్పల్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పబ్బతి వెంకటేష్, పాలమాకుల వెంకటేశం, బాలగోని మనీ,ఎన?స్ యుఐ అధ్యక్షుడు నారంచర్ల శివకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్షయ పాత్ర భోజనం భేష్..!

విద్యార్థులతో కలిసి రుచి చూసిన జర్నలిస్టు తూర్పాటి రమేష్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 21:** హత్నూర మండలం పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలకు అక్షయపాత్ర నుండి వస్తున్న భోజనాన్ని జర్నలిస్టు తూర్పాటి రమేష్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతి రోజు భోజనం ఇలాగే పెడుతున్నారా..? అని ఆయన ఆరా తీశారు. అక్షయపాత్ర నుండి భోజనం బాగా వస్తుందా వంటలు బాగున్నాయా..? అని వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారానికి ఎన్ని రకాల కూరగాయలు పెడతారు అని ఆయన విద్యార్థులను అడిగారు. కోడి గుడ్లు, స్నాక్స్ ఐటమ్స్ పెడుతున్నారా అని వాళ్లతో కలిసి భోజనం చేస్తూ.. తెలుసుకున్నారు. విద్యార్థులు అన్ని బాగానే పెడుతుంటారని అన్నారు. తాము ఎంత అడుగుతే అంత పెడతారని చెప్పారు. వారానికి రెండు మూడు రకాల కూరగాయలు, పప్పు, సాంబార్, వస్తాయని విద్యార్థులు తెలిపారు. గుడ్లు వారంలో రెండు మూడుసార్లు వస్తాయని విద్యార్థులు రమేష్ తో విద్యార్థులు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంద్రప్ప, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాజిదా బేగం లు మాట్లాడుతూ.. అక్షయపాత్ర నుంచి వచ్చే భోజనం బాగుంటుంది. తాము కూడా ఇక్కడే భోజనం చేస్తారని చెప్పారు. విద్యార్థులకు సన్న బియ్యంతో వండిన భోజనం, రెండు రకాల కూరగాయలు పప్పు సాంబార్, గుడ్లు, స్నాక్స్ వస్తున్నాయని తెలిపారు. తాము కూడ ఎప్పటికప్పుడు విద్యార్థులు చేసే భోజనాన్ని పరిశీలిస్తుంటామని వారు తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్ష జీవితం: ట్రాఫిక్ సిఐ విజయమోహన్



**చౌటుప్పల్.జనవరి 21. క్రైమ్ మిర్రర్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలం పంతంగి వద్ద రోడ్డు భద్రత, హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై సీఐ విజయ మోహన్ వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వాహనదారులు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగం,అజాగ్రత్త, వాహన నిర్వహణ లోపం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్.జనవరి 21. క్రైమ్ మిర్రర్ :** రైతులు ప్రభుత్వము అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు.బుధవారం చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 50 శాతం రాయితీ ద్వారా మంజూరైన యంత్ర పరికరాలను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని చౌటుప్పల్ మండలానికి సంబంధించి ఎనిమిదిన్నర లక్షల రూపాయల విలువ గల వ్యవసాయ రాయితీ పరికరాలు, నారాయణపూర్ మండలానికి నాలుగున్నర లక్షల రూపాయల విలువగల వ్యవసాయ రాయితీ పనిముట్లను వారి చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం అందించే పథకాలు వినియోగించుకోవాలని, తద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులను సాధించాలని కోరారు. గతంలో యంత్ర పరికరాలు లేక మనుషుల ద్వారా వ్యవసాయం చేయటం ద్వారా ఎక్కువ పనిభారం పడేదని నేడు ఈ యంత్ర పరికరాల వలన పనిభారం తగ్గుతుందన్నారు. అనంతరం వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా మాట్లాడుతూ... పనిముట్లతో ఆధునిక వ్యవసాయం చేసి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు కావున రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను ఖచ్చితంగా ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పెరిగి వ్యవసాయం ఎక్కువ అయినది దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వశీ రైతులకు అన్ని పథకాలు అమలులోకి తెస్తుందని తెలిపారు. గతంలో పంట అవశేషాలను వరి పత్తి కంది మొదలగు పంటల అవశేషాలను తగలబెట్టేవారని ఇలా తగలబెట్టడం వల్ల భూసారం తగ్గుతుందని, కావున ఈ ఆధునిక యంత్ర పరికరాలైన (రోటవేటర్,మల్టి క్రాప్ షెడ్డర్)ఉపయోగించి భూమిలో కలియ దున్నటం వలన సేంద్రియ కర్బనం పెరిగి అధిక దిగుబడులు రైతులు పొందవచ్చనీ భువనగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దామెర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్, ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నరసింహ, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య,చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్,లచ్చమ్మ గూడెం సర్పంచ్ తోటకూర శంకర్, గ్రామాల ఉప సర్పంచ్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,యంత్ర పరికరాల లబ్ధి దారులు ,రైతులు,డీలర్ లు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# చదువే మనిషికి నిజమైన సంపద

పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ

ఏదునూరి కళ్యాణి వెంకటేష్ కు అభినందనలు

**భువనగిరి, జనవరి 21(క్రైమ్ మిర్రర్):** చదువే మనిషికి నిజమైన సంపదని, చదువు వల్ల పొందిన జ్ఞానం, విచక్షణ, వివేకము, వినయము, సంస్కారము సమాజంలో గౌరవంగా జీవించడానికి ఉపయోగపడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా" బొల్లెపల్లి కుమార్ తెలియజేశారు. పేద పిల్లలు తమ చదువుకు ఉపయోగపడే నోటుబుక్కును ఉచితంగా అందించిన అనాజిపురం గ్రామ పంచాయతీ రెండో వార్డు మెంబర్ ఏదునూరి కళ్యాణి వెంకటేష్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలిపినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏదునూరి కళ్యాణి వెంకటేష్ 1000 నోట్ బుక్స్ పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సింహ, కుమారులు పాల్గొని మాట్లాడుతూ చదువు అనేది సమాజంలో ఆర్థిక భద్రత నిచ్చి తద్వారా సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని అన్నారు. చదువు ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందని, మూఢనమ్మకాలను, అంధవిశ్వాసాలను పోగొట్టి విజ్ఞానంవైపు నడిపిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని అన్నారు. చదువు అనేది నేడు సమాజంలో పేదలకు అందని సరుకుగా మారుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, సమాజంలో ఉన్న అనేక సామాజిక విజ్ఞానాన్ని ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే అందుతుందని అందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ విద్యను, పాఠశాలలను కాపాడుకోవాలని సూచించారు. పేద పిల్లల చదువుకు కీలకంగా ఉపయోగపడే నోటు బుక్స్ ను ఏదునూరి కళ్యాణి వెంకటేష్ ఉచితంగా అందించడం గొప్ప పరిణామమని వీరిని ఆదర్శం తీసుకొని గ్రామంలో ఇంకా అనేకమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , ఉప సర్పంచ్ వెలిశాల మురళి, పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, వార్డ్ మెంబెర్స్ ఏదునూరి కళ్యాణి, బొల్లేపల్లి అశోక్, కడారి భరత్, నీలం వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి, ఎం. సుధా,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేశం, మాజీ పాల సంఘము చైర్మన్ ఏదునూరి మల్లేశం, మాజీ నీటి సంఘము చైర్మన్ గూనుగుంట్ల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబెర్స్ గోగు శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, గ్రామ పెద్దలు, యువకులు నోముల వెంకట స్వామి, ఆకుల బిక్షపతి, ఎండీ ఇన్ షాబొద్దీన్, రఫీక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..





# పశువులు మనకు అసలైన సంపద

- పశుప్రదర్శన ప్రారంభించిన మాజీ ఎంపి
- రావులచంద్రశేఖర్ రెడ్డి.

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వనపర్తి:** పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర ఎద్దుల బండలాగుడు పోటీలు పశుప్రదర్శన మైదానంలో హోరాహోరీగా సాగుతున్నాయి. సందర్భంగా మూడు రోజులుగా కొనసాగుతున్న అంతరాష్ట్ర ఒంగోలు జాతి పశు ప్రదర్శన మరియు బండలాగుడు పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపుతూ వ్యవసాయ రంగం మక్కువతో పశుపోషణ చేస్తూ పంచప్రాణాలుగా రైతులు తమ ఎద్దులను చూసుకుంటారని వాటికి బండలాగుడులో ప్రావీణ్యం కల్పించి సంస్కృతి సాంప్రదాయాలకు కృషి చేస్తారని కొనియాడారు ఈ క్రీడలు ప్రజల్లో ఐక్యతను పెంచి స్నేహపూర్వకంగా సోదరభావంతో మెలిగే విధంగా చేస్తాయని అన్నారు.ప్రతి సంవత్సరం బండలాగుడు పోటీలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని సహకరిస్తానని ప్రతి సంవత్సరం తన మాతృమూర్తి రావుల పద్మమ్మ పేరిట బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. పోటీలను నిర్వహించిన గ్రామస్తులు రామన్ గౌడ్ రామకృష్ణ, మోహన్, కృష్ణారెడ్డి శంకరయ్య, నాగిరెడ్డి, కృష్ణయ్య, నాగరాములు, అంజిలను అభినందించి సన్మానించారు. నందిమల్లఅశోక్, వనం.రాములు, కర్రీస్వామి, రాజశేఖర్, దిలీప్ రెడ్డి. పెద్దింటి.వెంకటేష్, ద్దుల.సాయికుమార్, ఆనంద్, గోపిబాబు, వడ్డే.రమేష్, ముద్దుసార్, యాదయ్యసాగర్, తదితరులు ఉన్నారు.

# నర్సరీ పనులు ప్రారంభం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని దిర్శనపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీ పనులను సర్పంచ్ పాండవుల లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నర్సరీ ద్వారా నాణ్యమైన మొక్కలను పెంచి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. గ్రామస్తులు నర్సరీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్యామల, పంచాయతీ కార్యదర్శి శృతి, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు దివ్యంగ ప్రత్యేక ప్రజావాణిలో వినతులు స్వీకరణ

- తొలి రోజు 140 మంది రాక
- వినతులు స్వీకరించిన కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వారంతా శారీరక, మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. వ్యక్తిగత సమస్యలను విన్నవించేందుకు... ప్రభుత్వపరంగా సాయం పొందేందుకు జిల్లా ఉన్నతాధికారులకు వినతులు అందజేస్తున్నారు. కానీ అందరితో పాటు అర్జీలు ఇవ్వడం వల్ల ఒక్కోసారి వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించాలని భావించింది. జనవరి 21 బుధవారం రోజు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వనపర్తి జిల్లా కేంద్రం లో ప్రతి సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి నిర్వహిస్తున్న సంగతి తెలిసేందే. ప్రజావాణికి దివ్యాంగులు వచ్చి అందజేసే వినతులపై పలు సందర్భాల్లో అధికారులు స్పందిస్తున్నారు. ఇందులో కొందరివే సమస్యలు పరిష్కారం కావడంతో మిగతావారు మళ్లీమళ్లీ వస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం వారికోసం ఒకరోజు ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించారు.దివ్యాంగుల సమస్యలు దరఖాస్తు రూపములో ఇచ్చుకోడానికి జనవరి 21న ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు వనపర్తి జిల్లాలోని దివ్యాంగులకు సమాచారం ఇచ్చారు. దీనికి అనుగుణంగా బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమక్షంలో ఐ.డి.ఓ.సి సమావేశ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. దివ్యాంగులు ఇచ్చిన ఫిర్యాదుల్లో సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, మూడు చక్రాల వాహనాలు,



ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, ఉపాధి తదితర మంజూరు చేయాల్సిందిగా కోరుతూ 140 మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు.అనంతరం పట్టణంలోని బాలసదనం కు పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి తన స్వంత డబ్బుతో ఎలక్ట్రిక్ గ్రైండర్ ను కొని ఇవ్వగా అది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సంక్షేమ అధికారి అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం పై సమాఖ్య అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు దివ్యాంగుల సమస్యల పట్ల ఇంతగా శ్రద్ధ ఏ కలెక్టర్ చూపించలేదని, వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ఈరోజు చాలా సంతోషకరంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని నార్కెట్ పల్లి ఎస?కి వినతి పత్రం అందజేత

- నార్కట్పల్లి నూతన ఎస్సై విష్ణును సన్మానించడం జరిగింది
- గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పాలి
- పల్లగొర్ల మోదీరాందేవ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** నార్కెట్ పల్లి మండల పరిధిలోని గ్రామాలలో రాబోయే జడ్పీటిసి,ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని నార్కట్పల్లికి నూతనంగా వచ్చిన ఎస? విష్ణుకి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారిని సన్మానించారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఎడ్లమహాలింగం,రమేష్ చారి,వారు మాట్లాడుతూ,జడ్పీటిసి,ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి.ఈ ఎలక్షన్లుశాంతియుతంగా,న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం కాబట్టి,గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది.1) పోలీస్ పికెట్ల ఏర్పాటు జడ్పీటిసి,ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి.ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి.2) ప్రజల భయాందోళన నివారణకై గ్రామాలలో ప్రజలు భయం లేకుండా,సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా పెట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి.3) కుల,రాజకీయ ఆధిపత్య నియంత్రణ గ్రామాలు,మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున,వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి.4) స్వేచ్ఛా ఓటు హక్కు



ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటుహక్కునువినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి,పూర్తి రక్షణ కల్పించాలి.ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంనికల్పించాలి.నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, 5) మందు,డబ్బు పంపిణీ నివారణ ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి.సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.6) ఎస్సీ, ఎస్టీ,బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండఅడ్డుకోవాలి.జిల్లా ఎస్పీని కోరడం జరిగింది.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం,బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఉంద్రా భగవంత రెడ్డి కొడుకు రాజేందర్ రెడ్డికి గత 6 నెలల క్రితం ప్రమాదం జరిగింది.ఈ ప్రమాద సహాయార్థం అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి 56,000/ వేల రూపాయల చెక్కు మంజూరు కావడం జరిగింది.చెక్కును గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వీ పంచాయతీ కార్యదర్శి లు వారికి అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి,మాజీ ఉప సర్పంచ?లయ్య,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్త మల్లేష్,కోమటిరెడ్డి మల్ల రెడ్డి,చిల్లర స్వామి,సంగిశెట్టి రమేష్, పాలకుర్త స్వామి,పులగుర్ల నర్సిరెడ్డి,పోలెబోయిన సత్తయ్య,గ్రామ పెద్దలు గాజులమల్లయ్య,వార్డ్ మెంబర్లు,నీలం నరేష్,కట్ట సుప్రజ,పాలకూర్లబాలమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మరియు శ్రీ మార్కండేయ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, మరియు మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు మిర్యాల భాస్కర్,పద్మశాలి పట్టణ సంఘం ఉపాధ్యక్షులు దొంత శ్యామ్ సుందర్, కోశాధికారి నామాల జగన్మోహన్,ప్రధాన కార్యదర్శి రచ్చ సంతోష్,డైరెక్టర్ పెండెం విగ్నేష్ పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ మహర్షికి పుష్పమాలలతో అలంకరించి మంత్రోచ్ఛరణలతో పూజలు జరిపి ఘనంగామార్కండేయుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి పద్మశాలీయుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ మహర్షి మృకుండ మహర్షి-మరుద్వతి దంపతుల ముద్దుల తనయుడు, మృకుండ మహర్షి తనయుడు కావున అతనికిమార్కండేయుడు అని నామకరణం చేసినారు. సప్తమహా ఋషుల దీవెనలు పొంది బాల మార్కండేయునిగా,యముని జయించి శివుని ఆశీస్సులతో చిరంజీవిత్వాన్ని పొందిన సద్గునుడు శ్రీ మార్కండేయుడు. అలాంటిమహానుభావుని వంశము అయిన పద్మశాలీలు చేనేత ద్వారా ప్రపంచానికి వస్త్రానందించిన పద్మశాలీలు మాన సంరక్షకులం కావున భక్త మార్కండే జయంతి పర్వదినం సందర్భంగా ప్రపంచ మానవాళి అందరూ సుఖ





సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూజా కార్యక్రమం నిర్వహించినాము. పద్మశాలిలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోఉన్నారు. ముఖ్యంగా పద్మశాలిలు రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారు కావున,శివ భక్త మార్కండేయ మహర్షి ఆశీస్సులతో పద్మశాలిలు రాజకీయాలలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ నెంబర్ సుంకి మహేందర్ మార్కండే య అసోసియేషన్ సభ్యులు దొంత కిరణ్, చిందం భాను, మరియు పద్మశాలి కుల పెద్దలు దొంత శంకరయ్య,ఐటీపాముల కుమార్,జెల్లా నందయ్య,కూరపాటి భూమయ్య,గుంటి రవీందర్ మహేశ్వరం చంద్రమౌళి,పారుపల్లి నరసింహ,జెల్లా నరహరి,ఐటీ పాముల మీనయ్య, సుంకి విక్రం,మిరియాల శంకరయ్య,గర్దాస్ ఆంజనేయులు, చిందం సత్తయ్య, కర్నాటి వెంకటేశం, మూడుదుట్ల శేఖర్, గుంటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్

- డి. రాజా
- లెనినకు ఘన నివాళి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఆయన తెలిపారు. -విఐ లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, -అమర్జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని -అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని లెనిన్ ఉద్బోధించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్ధతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం -మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రత్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ -నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్త్ కౌర్, రామకృష్ణ పాండా, గిరిష్ శర్మ, కె. ప్రకాష్బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవ్సస్గుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు. క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని

ఆయన తెలిపారు. -విఐ లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, -అమర్జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని -అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని లెనిన్ ఉద్బోధించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్ధతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం -మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రత్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ -నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్త్ కౌర్, రామకృష్ణ పాండా, గిరిష్ శర్మ, కె. ప్రకాష్బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవ్సస్గుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు అకాల మరణం.. ఉపాధ్యాయ సమాజం కన్నీటి నివాళి

- బిక్షపతి కుటుంబానికి అండగా నిలిచిన పిఆర్టియుటిఎస్‌లి

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల తాళ్లపల్లిలో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన పీడీ ఉపాధ్యాయుడు బిక్షపతి అకాల మరణం ఉపాధ్యాయ సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. ఒక నిబద్ధత గల ఉపాధ్యాయుడిని కోల్పోవడం మాత్రమే కాకుండా, ఒక కుటుంబానికి ఆధారాన్ని కోల్పోయిన బాధ ప్రతి ఉపాధ్యాయ హృదయాన్ని తాకింది. ఈ విషాదాన్ని తట్టుకోలేక, పి ఆర్ టి యు టిఎస్ షాబాద్ మండల శాఖ పిలుపు మేరకు మండల ఉపాధ్యాయులు ఒక్కటై మానవత్వాన్ని చాటుకున్నారు. బిక్షపతి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూ. 75,000 ఆర్థిక సహాయం అందించారు. ఇది కేవలం డబ్బు కాదు ఒక ఉపాధ్యాయ కుటుంబం పట్ల ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. అదేవిధంగా, జడ్. పి. హెచ్. ఎస్ తాళ్లపల్లి ఉపాధ్యాయులు మరో రూ. 30,000 ఆర్థిక సహాయం అందించి సహచరుడి కుటుంబానికి తమ మనసు ఎంత పెద్దదో చాటుకున్నారు. బిక్షపతి సేవలు, వారి మృదుస్వభావం, విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ ఎప్పటికీ గుర్తుండిపోతాయని, ఆయన స్మృతి ఉపాధ్యాయ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు. సుశీలతో పాటు పలువురు మండల ఉపాధ్యాయులు పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు. “కష్టకాలంలో ఉపాధ్యాయ కుటుంబాలకు పి ఆర్ టి యు ఎప్పుడూ అండగా ఉంటుంది” అని వారు భరోసా ఇచ్చారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

- నాలుగో వార్డ్ లో ఎల?డి లైట్ల ఏర్పాటు
- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి
- వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేష్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 21(క్రైమ్ మిర్రర్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎల?డీ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ ఎల్ ఈ డి లైట్లులు నాలుగో వార్డులో వీధి వీధి గుండా పర్యటిస్తూ ప్రతి ఒక్క స్తంభానికి దగ్గరుండి వార్డు నెంబర్ సురపల్లి వెంకటేశం పర్యవేక్షిస్తూ ఏర్పాటు చేయిస్తున్నారు. లైట్ల ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, సూరపల్లి వెంకటేశం కి గ్రామ ప్రజలు, కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పుల్లాయిగూడెం మహిళా సంఘం భవనానికి పెసరు గిరిజా గోపాల్ రెడ్డి స్థలం విరాళం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎదురైన స్థలం సమస్య పరిష్కారమైంది. గ్రామానికి మహిళా సంఘం భవనం మంజూరైనప్పటికీ,తగిన ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణం నిలిచిపోయింది. ఈ విషయాన్ని గమనించిన ప్రస్తుత సర్పంచ్ నర్రాముల రామలింగయ్య,ఉప సర్పంచ్ తండ రమేష,వీఓఏ జీడిమల్ల సునీత,మహిళా సంఘం అధ్యక్షురాలు ఆవుల పద్మ,మహిళ సభ్యులు బండారు సరోజన,బండారు సత్తమ్మ, అంతిరెడ్డి వజ్రమ్మ,బత్తిని పులమ్మ మరియు గ్రామ సెక్రటరీ శ్రీనివాస్,గ్రామస్తులు బండి ఉప్పలయ్య గౌడ్,మాజీ సర్పంచ్ పెసరు గిరిజా గోపాల్ రెడ్డిని సంప్రదించి మహిళా సంఘం భవనంకు స్థలం కావాలని కోరారు.?గ్రామ అభివృద్ధిపై ఉన్న మక్కువతో గిరిజా గోపాల్ రెడ్డి తక్షణమే స్పందించి,తన ఇంటి పక్కనే ఉన్న విలువైన సొంత ఖాళీ స్థలాన్ని మహిళా సంఘం భవన నిర్మాణానికి విరాళంగా ఇచ్చేందుకు అంగీకరించారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం, వారిపై ఉన్న మమకారంతో ఈ భవనానికి వారి పేరు పెట్టాలని ఆయన



కోరారు. సొంత భూమిని గ్రామం కోసం విరాళంగా ఇచ్చిన పెసరు గిరిజా గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ భవనం అందుబాటులోకి వస్తే గ్రామంలోని మహిళల అభ్యున్నతికి, వారి సమావేశాలకు ఎంతో దోహదపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.నిస్వార్థంగా స్పందించిన మాజీ సర్పంచ్ పెసరు గిరిజా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు గ్రామ పంచాయతీ పాలకమండలి, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చేనేత రుణమాఫిలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**- చేనేత రుణమాఫి వెంటనే అమలు చెయ్యాలి**

**- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 21:** చేనేత రుణమాఫి అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ కు ముందే చేనేత రుణమాఫి నిధులను చేనేత కార్మికుల ఖాతల్లో జమ చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఆత్మకూరు (ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రుణమాఫి ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయకపోవడంతో చేనేత కార్మికులు అనేక ఉద్యమాలు నిర్వహించారని, కార్మికుల పోరాట ఫలితంగా స్పందించిన ప్రభుత్వం 33 కోట్లు విడుదల చేసిందని, అవి జిల్లా చేనేత కార్యాలయం చేరినట్లు అధికారులు కూడ ప్రకటించారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కారణంగా జాప్యం జరిగినప్పటికి తరువాత కూడ అమలు కాకపోవడం,పూర్తి నిధులు విడుదల అయితేనే రుణమాఫి అమలు అవుతుందని చెప్పడంతో మళ్ళీ కార్మికులు అందోళన బాటపట్టి పోచంపల్లి లాంటి కేంద్రాలలో దీక్షలు చేపట్టడంతో దిగివచ్చిన ప్రభుత్వం 16 కోట్ల



27 లక్షల విడుదల చేస్తూ జిఓ ఇచ్చిందని, కాని ఇప్పటికి అమలు కాలేదని తెలిపారు.రుణాలు చెల్లించాలని బ్యాంకు అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురించేస్తున్నారని అన్నారు.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయితే మళ్ళీ జాప్యం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే రుణమాఫికి సంబందించిన నిధులను కార్మికుల ఖాతాల్లో జమచెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి ముషం సత్యనారాయణ, చేనేత నాయకులు ముషం శ్రీనివాస్, చింతకింది సోమరాజు, ముషం స్వామి, ముషం వెంకటయ్య, కూరపాటి బిక్షపతి, ఎలగందుల అంబాదాస్, గుండు ఆనంద్, ముషం కవిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం జనవరి 23న జిపఉపా ఆత్మకూరు(ఎం)లో ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం కబడ్డీ క్రీడకు సంబంధించిన డ్రాను మండల విద్యాధికారి కె మహాదేవ రెడ్డి, పీటీల సమక్షంలో మరియు యువజన సంఘాల సమక్షంలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో డ్రా తీయడం జరిగింది. జనవరి 23వ తారీఖు రోజున ఆత్మకూరు (ఎం)హైస్కూల్లో క్రీడలు ప్రారంభం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆత్మకూరు(ఎం)గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు మెంబర్లు బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బిఆర?స్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయి కోడి నాగేష్,మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి,బిజెపి నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి,బండారు సత్యనారాయణ,లోడి వెంకటయ్య గౌడ్,పరకాల రాంబాబు,బబ్బుల్, లింగం, నేతాజీ యువజన మండల అధ్యక్షులు దొంతర బోయిన మురళీకృష్ణ,శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ ,సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు మజ్జిగ నరసయ్య, సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్ ,యువజన నాయకులు గుండె గాని కిరణ్,బండారు సాయి,ఎలేందర్ ,సుభాష్,లోడి ప్రదీప్,కందడి మధు,భరత్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (TS-MESA) ఖమ్మం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:**తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ఏూ-వీజుఊూ) ఖమ్మం జిల్లా క్యాలెండర్?ను ఈరోజు ఖమ్మం ఐ.డి.ఓ.సి లో గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమం ఏూ-వీజుఊూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్ మరియు జిల్లా కార్యదర్శి శ్రీ సయ్యద్ ఏ. జిలాని గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ¯ం-ఎవఝ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.కే. హసన్ పాషా, కోశాధికారి శ్రీ సయ్యద్ రహీం, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.కే. యాకుబ్ పాషా, వైస్ ప్రెసిడెంట్లు శ్రీ ఎం.ఏ. గఫూర్, శ్రీ ఎస్.కే. సమద్, శ్రీ ఎండి అబ్దుల్ సత్తార్, శ్రీమతి ఎండి హసీనా బేగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఎండి హ్యాపీ ఉద్దీన్, కార్యవర్గ సభ్యులు శ్రీ ఎండి ఇలియాజ్, శ్రీ సయ్యద్ సోహెల్?తో పాటు మైనార్టీ ఉద్యోగులు శ్రీ ఖలీల్ పాషా, శ్రీ నన్నే సాహెబ్, శ్రీ ఎండి రహీముద్దీన్, శ్రీమతి జరీనా, శ్రీ తాజుద్దీన్, శ్రీ సాదిక్ అలీ, శ్రీ ముజీబ్, శ్రీమతి సమరిన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖమ్మంలో టిబిజెఏ కమిటీ సమావేశం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):**టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానంతో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మం జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే. శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శిగా సి.హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా, అలీమ్, రామచందర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

